01ATP29FF_01ATP29FF.qxd 29-01-2023 PM 10:39 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 30 జనవరి 2023 పేజీలు : 04

# పెరగని డైట్ ఛార్జీలు...మారని మెనూ...!

**- గత ఐదు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి - డైట్ ఛార్జీలు పెంచుతామని కాలయాపన చేస్తున్న ప్రభుత్వం**

**- మార్కెట్లో భారీగా పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు - ఆ మెనూ ప్రస్తుతం అమలు చేయడానికి ఇబ్బందులు పడుతున్న వార్డెన్లు**



భోజనం తింటున్న హాస్టల్ విద్యార్థులు



బయోమెట్రిక్ వేయడానికి గంటల తరబడి క్యూలో ఉన్న శింగనమల బీసీ హాస్టల్ విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, జనవరి 29 ప్రభాతవార్త

***ప్రతి ఎడాది విద్యా సంవత్సరం ప్రారంభంలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు అప్పటి ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు పెంచి మెనూను మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కానీ గత ఐదేళ్లుగా డైట్ చార్జీలు పెంచకపోగా...కనీసం మెనూ కూడా మార్చకపోవడం గమనార్హం. బహిరంగ మార్కెట్లో నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరిగాయి. దీంతో వార్డెన్లు అప్పటి మెనూను ప్రస్తుతం కూడా అమలు చేయడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడుగా సర్వర్ సమస్య వలన గత కొన్ని నెలలుగా బయోమెట్రిక్ పనిచేయకపోవడం గమనార్హం.***

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎస్సీ-85, ఎస్టీ-20, బీసీ-113, మైనార్టీ-2, దివ్యాంగ-2 హాస్టల్స్ వున్నాయి. ఇందులో 3వ తరగతి నుంచి ఇంటర్ ఆపై చదువులను వేలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ విద్యార్థులకు ప్రతి ఎడాది ఏప్రిల్‌లో అప్పటి నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలను పెంచాలి లేదా మెనూను అయినా మార్పు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. అందులో భాగంగా 2018-19 విద్యా సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం అప్పటి ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు ఒక్కో విద్యార్థికి నెలకు రూ.1250 నుంచి రూ.1400 వరకు పెంచి ప్రత్యేక మెనూను తయారు చేసి జూలై 1 నుంచి అమలు చేయాలని జీవో నెం:82లో ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. కానీ అప్పటి నుంచి దాదాపు ఐదేళ్లు అవుతున్నా... నేటికి ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచకపోవడం గమనార్హం. కనీసం మెనూ కూడా మార్పు చేయలేదు. మార్కెట్లో నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరిగాయి. ఐదేళ్ల క్రితం నిర్ణయించిన డైట్ చార్జీలతోనే, అప్పటి మోనూను ప్రస్తుతం కూడా అమలు చేయడానికి ఆయా హాస్టల్స్ వార్డెన్లు నానా ఇబ్బందులు పడుతున్నారు. ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలను పెంచి మెనూ మార్చాలని ఆయా హాస్టల్ వార్డెన్ల సంఘం నాయకులు కలెక్టర్లు, ఆయా శాఖ జిల్లా ఉన్నతాధికారులను పలు మార్లు కలిసి అర్జీలు ఇవ్వడం జరిగింది. జిల్లా ఉన్నతాధికారులు కూడా డైట్ చార్జీలు పెంచాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. కానీ నేటికి డైట్ చార్జీలు పెంచకపోవడంతో ప్రభుత్వం తీరుపై ఆయా హాస్టల్ వార్డెన్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా డైట్ చార్జీలను పెంచుతామని సంక్షేమ శాఖల సమీక్ష సమావేశంలో చెప్పడంతో వార్డెన్లు హర్షం వ్యక్తం చేశారు. కానీ ఇంత వరకు ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచకపోవడం గమనార్హం. మరో మూడు నెలల్లో ప్రస్తుత విద్యా సంవత్సరం ముగియనుంది. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ధరలకు అనుగుణంగా డైట్ ఛార్జీలను పెంచాలని లేదా మెనూను మార్పు చేయాలని ఆయా హాస్టల్ వార్డెన్లు కోరుతున్నారు.

**సర్వర్ సమస్యతో పనిచేయని బయోమెట్రిక్ :**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగ హాస్టల్ విద్యార్థులకు ప్రతి రోజు వేయాల్సిన బయోమెట్రిక్ ఈ-హాజరుకు సర్వర్ సమస్య వెంటాడుతుంది. గత మూడు నెలలుగా సమస్య పరిష్కరం కాకపోవడంతో ఈ సమస్యని ఆయా హాస్టల్ వార్డెన్లు ఆయా శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళగా...సర్వర్ పనిచేయని హాస్టల్లో మ్యానువల్ అటెండెన్స్ వేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో సర్వర్ పనిచేయని రోజు మ్యానువల్‌గా అటెండెన్స్ వేస్తున్నట్లు ఆయా హాస్టల్ వార్డెన్లు చెబుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల బయోమెట్రిక్ ఈ-హాజరు వేయడానికి సర్వర్ సమస్యని వెంటనే పరిష్కరించాలని ఆయా వార్డెన్లు కోరుతున్నారు. ఈ రెండు సమస్యలపైన వివరణ అడిగేందుకు వార్త విలేఖరి సోషల్ వేల్ఫేర్ డీడీకి ఫోన్ చేయగా ఆయన స్పందించలేదు.

**ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలను పెంచాలి : ఎస్సీ హాస్టల్ వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షులు రాము నాయక్**



2018-19 విద్యా సంవత్సరం తర్వాత డైట్ చార్జీలను పెంచలేదు. మార్కెట్లో సరుకుల ధరలు భారీగా పెరిగాయి. అప్పటి డైట్ చార్జీలతోనే అప్పటి మోనూను ప్రస్తుతం కూడా అమలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నాము. ప్రభుత్వం వెంటనే స్పందించి ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలను పెంచాలని కోరుతున్నాము.

**ధరలు భారీగా పెరిగాయి : బీసీ హాస్టల్ వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షులు మారుతి ప్రసాద్**



గత ఐదేళ్లుగా డైట్ చార్జీలను పెంచలేదు. కనీసం మెనూ మార్పు కూడా చేయలేదు. మార్కెట్లో మాత్రం సరుకుల ధరలు భారీగా పెరిగాయి. అప్పటి మెనూను ప్రస్తుతం కూడా అమలు చేయడానికి నానా ఇబ్బందులు పడుతున్నాము. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రస్తుత ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలను పెంచాలని, లేదా మెనూ అయినా మార్పు చేయాలని కోరుతున్నారు.

**డైట్ చార్జీలు పెంచాలని ప్రతిపాదనలు పంపించాము: డిటిడబ్ల్యూవో అన్నాదొరై, బీసీ వేల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి**

డైట్ చార్జీలు పెంచాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుంది. విద్యార్థుల బయోమెట్రిక్ ఈ-హాజరుకు సర్వర్ సమస్య ఉన్న మాట వాస్తవమే. సర్వర్ సమస్య ఉన్న రోజు మ్యానువల్ అటెండెన్స్ వేయాలని వార్డెన్లకు చెప్పడం జరిగింది. ఈ సమస్య కూడా త్వరలో పరిష్కారం అవుతుంది.

## మడకశిర వైకాపాలో
# ఆగని వర్గపోరు



మాట్లాడుతున్న వైకాపా నాయకులు

**గుడిబండ, జనవరి 29 ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గంలో వైకాపా పార్టీలో ఎంఎల్ఏ తిప్పేస్వామిపై అసమ్మతి పోరు తగ్గేలా లేదు. ఎమ్మెల్యేపై వ్యతిరేకంగా ఉన్న నాయకులు కర్ణాటక రాష్ట్రానికి చెందిన తుమకూరు జిల్లా ఊర్డిగెరె దగ్గర వెలసిన ఆంజినేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం నియజకవర్గంలో ఉండే ఎమ్మెల్యే వ్యతిరేక వర్గానికి చెందిన ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎంఎల్ఏ అనుసరిస్తున్న తీరును వ్యతిరేకిస్తూ రాబోయే 2024 ఎన్నికల్లో ఎంఎల్ఏ అభ్యర్థిని మారిస్తే ఎవరిని ఎన్నుకోవాలనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తీరునే ఖండిస్తూ నియోజకవర్గంలో వైకాపా పార్టీ బలోపేతానికి చేయవలసిన కృషిని బలహీనపడటానికి కారణాలను విశ్లేషించారు. అలాగే మడకశిర నియోజకవర్గ ప్రజలకు రాబోయే రోజుల్లో మంచి జరుగుతుందని అవినతికి తావు లేకుండా పాలన సాగించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి సరైన అభయర్థిని ఎన్నిక చేసేందుకు వైకాపా నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్‌రెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, సీనియర్ లాయర్ వైసి గోవర్ధన్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, లాయర్ గోపినాథ్, రొళ్ల ఎంపిపి విజయ రంగే గౌడ్, గుడిబండ సర్పంచు కర్ణాటక గౌడ్ కల్లుమర్రి మాజీ సర్పంచు శ్రీరాములు, రొళ్ల మండలం హొట్టేబెట్ట సర్పంచు ప్రకాష్, నిద్రగట్ట నాగరాజు, రొళ్ల మండలం సచివాలయ కన్వీనర్ రంగప్ప, నాయకులు రాజు, హెచ్‌టి హళ్లి ధనరాజ్, గుడిబండ మాజీ ఎంపిపి ఎల్‌కె నరసింహప్ప, సర్పంచు ఈరలక్కప్ప, భోజరాజు, యస్‌ఆర్ హట్టి రంగధామప్ప, గుడ్డదహళ్లి, నాగరాజు, యువ నాయకుడు భోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో పోటెత్తిన అశ్వత్థం



శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం





ఉత్సవ విగ్రహాలను అలంకరించిన దృశ్యం , శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి పూజలు చేసిన దృశ్యం

**పెద్దపప్పూరు, జనవరి 29 ప్రభాతవార్త**

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పవిత్రపుణ్యక్షేత్రం అశ్వత్థం మాఘమాసం రెండవ ఆదివారం భక్తులతో పోటె త్తింది. వేలాది మంది భక్తులు తరలివచ్చి శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్ర భీమలింగేశ్వరస్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్నానఘ ట్టాలతో పాటు పెన్నానదిలో మాఘస్నానాలు ఆచరించి ఆలయం ఆవరణలో స్వామి వారి నైవేద్యం వండి స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకోవడం ఇక్క డ ఆనవాయితీగా వస్తోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆల య నిర్వాహకులు చలువపందిళ్లు, ప్రత్యేక తాగునీటి వసతి ఏర్పాట్లు చేప ట్టారు. ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో వృద్ధులు, మహిళలు, పిల్లలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామి వారిని కనులారా దర్శించుకున్నారు. ఆలయం ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శివపార్వతుల ఉత్స వ వి గ్రహాలు భక్తులకు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆర్టీసి అధికారులు తిరుణాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీ సులు నడిపారు. పలువురు స్వచ్ఛంధ సంస్థలవారు భక్తులకు తాగునీరు, అన్నదాన కార్యక్రమాలను విరివిగా చేపట్టారు. ఆలయం ఆవరణలో గాజుల అంగళ్లు, దేవతామూర్తుల ఫోటోల అంగళ్లు, మిఠాయి దుకాణాలు, చెరుకు అంగళ్ల భక్తులతో కిక్కిరిసి పోయాయి. తిరుణాలలో ఎలాంటి అవాంచనీయ సంఘ టనలు జరగకుండా ఎస్ఐ ఖాజా హుసేన్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

**అశ్వత్థంలో అపశృతి - పుణ్యస్నానాలు చేస్తూ ఇద్దరు భక్తులు మృతి**



పెన్నానదిలో పొంగులు ఏర్పాటు చేసిన దృశ్యం

మండలంలోని అశ్వత్థంలో ఆదివారం అపశృతి చోటు చేసుకుంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి దర్శనానికి వచ్చి పెన్నానదిలో పుణ్య స్నానాలు చేస్తూ ఇద్దరు భక్తులు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ ఖాజాహుసేన్ తెలిపిన వివరాల మేరకు కర్నూల్ జిల్లా ప్యాపిలి మండలం రాచర్లకు చెందిన





మృతి చెందిన వెంకటనారాయణ, శ్రీనాథ్

వెంకటనారాయణ (37) బెంగుళూరులో నివాసం వుంటున్నారు. అతనితో పాటు స్వామివారి బ్రహ్మోత్సవాలకు అతని భార్య ఆదిలక్ష్మీ, ఇద్దరు పిల్లలతో పాటు అతని వద్ద పని చేసే కర్నాటక రాష్ట్రం కోలార్‌కు చెందిన శ్రీనాథ్ (20) వచ్చారు. వెంకట నారాయణతో పాటు ఆయన పిల్లలకు తలనీలాలు స్వామి వారికి సమర్పించి పెన్నానదిలో పుణ్య స్నానాలకు వెళ్లారు. అయితే లోతు ఎక్కువగా వున్న గు ంతలో పడడంతో ఈతరాక వెంకటనారాయణ అక్కడి కక్కడే మృతి చెం దాడు. శ్రీనాథ్ అపస్మారకస్థితిలో వుండడంతో అతన్ని తాడిపత్రి ప్రభుత్వా సుపత్రికి తరలి స్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. వెంకట నారా యణ భార్య ఆదిలక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసు నమోదు చేసుకున్నారు. స్వామి వారి దర్శనానికి వచ్చి ఇద్దరు మృత్యు వాత పడడంతో భక్తులు అయోమయానికి గుర య్యారు. భర్త వెంకట నారాయణ మృత దేహంపై పడి ఆదిలక్ష్మీ వారి పిల్లలు రోధించడం భక్తులకు కంటతడి పెట్టించింది.

# సంక్షేమ ప్రదాత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

- దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల రూపకల్పన
- పారదర్శకంగా అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం రూరల్,జనవరి29ప్రభాతవార్త:**

దేశంలో ఇంత వరకు ఏ ప్రభుత్వం తీసుకరాని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి సంక్షేమ ప్రదాతగా పేరు తెచ్చుకోవడం జరిగిందని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఆదివారం అనంత రూరల్ మండలంరుద్రంపేట పంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ,సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్,వైకాపా నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేపట్టి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని ఆదికారులను, సర్పంచ్‌కు ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరానికి దీటుగా నియోజకవర్గ పరిధిలోని రుద్రంపేట గ్రామ పంచాయితీలో సుమారు రూ.26 కోట్లతో సిసి రోడ్లు,డ్రైయినేజీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వైసిపి అధికారంలోకి వచ్చాక ప్రతి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.గత ఎన్నికల సమయంలో గ్రామంను అభివృద్ధి బాటలో నడిపిస్తాన్నాని మాటిచ్చామని ఇచ్చిన మాట ప్రకారం వాటిని నెరవేస్తు పంచాయితీని గతంలో ఎన్నడు చేయని విధంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.గ్రామంలోని ఏ ఇంటి వద్దకు వెళ్లినా ప్రజలు సంక్షేమ పథకాల పట్ల సంతోషం వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లోను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే సిఎంగా మళ్ళి చూడాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. రాబోయే రోజుల్లో పంచాయితీని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకవెళ్తామన్నారు.పంచాయితీలోని ప్రతి వార్డులో సిసి రోడ్లు,డ్రైయినేజీ కాలువలు ఏర్పాటు చేస్తామన్నారు.వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకు,కులాలకు,మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణీకంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి,ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వరయ్య, వైఎస్ఎంపిపిబాలాజీ,ఎంపిటిసిలుమహబూబ్‌బీ,ఓంప్రకాష్‌రెడ్డి,నారాయణమ్మ,మాజీ ఎంపిటిసి రాఘవరెడ్డి, మహిళానాయకురాలుకృష్ణవేణీ,,వైకాపానాయకులుఎంఎస్ఎస్‌సాధిక్,పురుషోత్తం,మాజీసర్పంచ్‌కుళ్లాయప్ప,వెంకటరామిరెడ్డి,వెంకటేష్‌నాయక్,విజయ్,రామకృష్ణ,నవీన్, కొండద,రమణారెడ్డి,రామచంద్రారెడ్డి,లక్ష్మినారాయణ,సంజీవులు,పద్మావతి,గోవింద్‌రెడ్డి,నాగరాజు,ఓబుళపతి,వెంకటరాముడు,అధికారులు ఏఓవెంకటచలపతి, శ్రీవాసులురెడ్డి, అంజినేయులు,మనోజ్,పంచాయితీ కార్యదర్శి నరసింహరెడ్డి, స్థానికనాయకులు, సచివాలయ సిబ్బంది, వార్డుసభ్యులు, వలంటర్లీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంచి వాళ్లకు ఎప్పుడూ దేవుడు తోడుంటాడు

**శింగనమల, జనవరి 29 ప్రభాతవార్త**

మంచి వాళ్లకి ఎప్పుడూ దేవుడు తోడుగా ఉంటాడని జగనన్న చెబుతూ ఉంటాడని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నాగలగుడ్డం తాండా గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు మనం మంచి చేస్తున్నాం. అదే మనల్ని నడిపిస్తుంది, గెలిపిస్తుందని జగనన్న పదే పదే చెబుతుంటారు. నేను ప్రజలను నమ్ముకున్నాను, వారి అండ ఉన్నంత కాలం మనల్ని ఎవరూ ఏమి చేయలేరని జగనన్న ఆత్మ విశ్వాసంతో చెప్పే మాటలు మీకు చెబుతున్నామన్నారు. ఈరోజు పేద ప్రజ లు పట్టెడు అన్నం తింటున్నారు. వృద్దులు పెన్షన్ తీసుకుంటున్నారు. ఎవరి మీద ఆధారపడకుండా హాయిగా ఉన్నారు. అన్ని వర్గాలకు అవసరమైనట్టుగా 10వేల చొప్పున జగనన్న వేస్తున్నారు. ఇల్లుకాదు జగనన్న కాలనీలనే కడుతు న్నారన్నారు. పిల్లల చదువు కోసం ఫీజు రీయింబర్స్ మెంట్,



వృద్దురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రమంతా సస్య శ్యామలంగా ఉంటే పచ్చ కళ్లతో చూసి విష ప్రచారం చేస్తున్న దుష్ట చతు ష్టయం దుర్మార్గపు రాతలను నమ్మవద్దని ఆమె పేర్కొన్నారు. మీకు తెలుసు మీ మనసుకు తె లుసు ఓటు వేసే ముందు ఒక్క టే ఆలోచించమని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో జగనన్న సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన సాలమ్మ ఇంటికి వెళ్లి 3,49,780 రూపా యలు ఆమె లబ్ధి పొందినట్లు తెలి పా రు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, వైసీపీ మండల కన్వీనర్ పట్నం నగేష్, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారి, వెలుగు ఏపిఎం నారాయణస్వామి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ శ్రీనివాసులు, ట్రాన్స్‌కో ఏఈ విజయ్ కుమార్, ఎంఇఓ నరసింహరాజు, ఈఓఆర్డి శివనారాయణరెడ్డి, గ్రామ సచి వాలయ ఉద్యోగులు, వాలెంటీర్లు, వైసీపీ నాయకులు శ్రీనివాసులు నాయక్, రవికుమార్‌నాయక్ పాల్గొన్నారు.

**సాహితీ గగన్ మహల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు లాయర్ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పెనుకొండలో జరిగిన కార్యక్రమంలో పలువురు విశిష్ట అతిథులను ఘనంగా సత్కరించారు.**

వివరాలు 4లో...

# నగరంలో అధ్వానంగా రోడ్లు

**- 49వ డివిజన్‌లో పర్యటించిన ప్రభాకరుడు**

**- ఘన స్వాగతం పలికిన ప్రజలు :** వివరాలు 4లో...

## డా.నానీల నాగేంద్రకు రాష్ట్రస్థాయి పురస్కారం

## గృహ సారధుల నియామక సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా నేతలు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 29 ప్రభాతవార్త : కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం 5 సచివాలయంలో గృహ సారధుల నియామక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథులుగా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ సచివాలయ కన్వీనర్ అర్చన, 5 సచివాలయం (9,10వ వార్డు) కన్వీనర్లు షేక్షావలి, అరుణ, కిషోర్ మున్సిపాలిటీ సచివాలయ కన్వీనర్ అర్చన మాట్లాడుతూ.. గృహ సారధులు వాలెంటీర్లు ప్రజలకు వారధులుగా ఉండాలని అదే విధంగా వాలెంటీర్లు కరోనా మహమ్మారిలో చేసిన సేవలు మరువలేనిది అని కొనియాడారు. గృహ సారధులు, ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మధ్య వారధులుగా ఉండాలని గృహ సారధులకు వాలెంటీర్లకు అన్ని విధ్యాలుగా మీ సచివాలయ కన్వీనర్లు అందుబాటులో ఉంటారు. అదే విధంగా మరొక్కసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకు అధికారంలోకి తేవాలని కోరారు. మరొక్కసారి ఆంధ్ర రాష్ట్రానికి వైఎస్ జగన్ ముఖ్యమంత్రిని చేసుకుందామని కళ్యాణదుర్గం నియోజకవర్గానికి మరొక్కసారి కెవి.ఉషాశ్రీచరణ్‌కి ఎమ్మెల్యేగా చేసుకుని ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు మేలు చేసే విధంగా మనం పని చేద్దామని అన్నారు. సచివాలయ కన్వీనర్ షేక్షావలి మాట్లాడుతూ.. వాలెంటీర్లకు గృహ సారధులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ మీకు ఏ సమస్య వచ్చినా మేము ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి యువ నాయకుడు బిక్కి హరి, మ ఉచ్చర్లపల్లి నవీన్‌కుమార్, 10 వార్డు డీలర్ ఇబ్రహీం, ఎండియు ఇమ్రాన్, వైఎస్ఆర్‌సిపి మైనార్టీ యువ నాయకుడు మారంపల్లి చాంద్, ఫక్ర, విజయ్‌కుమార్, గోపి, అనిల్, శ్రీనివాసులు, వార్డు ఆర్పిలు ధనలక్ష్మి, కళ్యాణి, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కోడి రంగనాథస్వామి బ్రహ్మారథోత్సవం

-భక్తజన సందోహం నడుమ స్వామివారి ఊరేగింపు


రథాన్ని లాగుతున్న భక్తులు


స్వామివారిని అలంకరించిన దృశ్యం

లేపాక్షి, జనవరి 29 ప్రభాతవార్త : మండలంలోని సిరివరం గ్రామంలో ఆదివారం కోడి రంగనాథ స్వామి బ్రహ్మోత్సరథోత్సవం భక్తజన సందోహం నడుమ అంగరంగవైభవంగా జరిగింది. శ్రీరంగనాథసా్వమి ఆలయంలో ఉదయం అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం శ్రీరంగనాథస్వామి ఆలయం ముందు వివిధ రకాల పుష్పాలతో అలంకరించబడిన బ్రహ్మ రథానికి శాస్త్రోక్తంగా రథాంగ హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో శ్రీరంగనాథస్వామి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేకపూజలు నిర్వహించి అనంతరం గోవిందనామస్మరణతో ఆలయం నుండి రథం వరకు కోడి రంగనాథస్వామిని భక్తులు తీసుకొచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన బ్రహ్మరథంపై స్వామివారిని వుంచి రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులు ఆలయం నుండి కంచిసముద్రం రహదారిలోని అశ్వర్థకట్ట వరకు వీధుల గుండా బ్రహ్మరథోత్సవం ముందుకు సాగింది. అక్కడి నుండి ఆంజనేయస్వామి ఆలయం వరకు రథోత్సవం కొనసాగింది. సాయంత్రం శ్రీఆంజనేయస్వామి ఆలయం నుండి రథోత్సవం కోడి రంగనాథస్వామి ఆలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా స్వామివారికి మహామంగళహారతి నిర్వహించారు. రథోత్సవం సమయంలో జంగమల క్రీడలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రామచంద్రరావు, సర్పంచు నేత్రావతి, గ్రామపెద్దలు శ్రీనివాసులు, పరిగి క్రిష్టప్ప, వేణుగోపాల్‌రెడ్డి, అధిక సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామికి వెండి చమరలు వితరణ



లేపాక్షి, జనవరి 29 ప్రభాతవార్త : లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయానికి తుంకూరు జిల్లా కర్నాటక ప్రాంతం సిరాకు చెందిన సిద్ధగంగమ్మ వారి కుటుంబసభ్యులు స్వామివారికి రెండు వెండి చమరములు చామర మృగ వెంట్రుకలతో చేరి ఆలయమునకు వితరణ చేశారని ఆలయ ఇఒ నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దుర్గ, వీరభద్రస్వామికి ప్రత్యేకంగా అలంకరించి విశేషపూజలు నిర్వహించారు. వారికి ఆలయ అతిథి మర్యాదలతో ఇఒ నరసింహమూర్తి సత్కరించారు.

## అనారోగ్యంతో న్యాయవాది గంగాధర్ మృతి

లేపాక్షి, జనవరి 29 ప్రభాతవార్త : మండల కేంద్రం లేపాక్షికి చెందిన న్యాయవాది గంగాధర్ అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. గత కొన్ని రోజులుగా న్యాయవాది గంగాధర్ బిపితో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం బిపి తగ్గడంతో చికిత్స నిమిత్తం బెంగుళూరు ఆసుపత్రికి తరలించారు. బెంగుళూరులో చికిత్స పొందతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. మృతదేహాన్ని ఆదివారం ఉదయం లేపాక్షికి తరలించారు. దీంతో సీనియర్ న్యాయవాదులు రామచంద్రారెడ్డి, నాగరాజురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, రవికుమార్, గోపాల్, నాని, మాధవయ్యలతో పాటు లేపాక్షికి చెందిన రాంప్రసాద్, తదితరులు గంగాధర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.


మృతి చెందిన న్యాయవాది గంగాధర్ (ఫైల్‌ఫోటో)

## రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు

బెలుగుప్ప, జనవరి 29 ప్రభాతవార్త

మండల పరిధిలో అనిమిరెడ్డిపల్లి గ్రామంలో బోయ రామాంజినేయులు తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల మేరకు.. విరుపాపల్లి గ్రామానికి చెందిన బోయ రామాంజినేయులు బుల్లెట్ బండిపై అనంతపురంకు వెళ్తూ ఉండగా కళ్యాణదుర్గం నుంచి అనంతపురం వెళ్తున్న లారీ ఢీ కొనడంతో అతని కుడికాలు నుజ్జునుజ్జు అయి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

## కార్మికులకు పనిభారం తగ్గించండి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు నాగమణి




బొమ్మనహాళ్, జనవరి 29 ప్రభాతవార్త : మండల పరిధిలోని హరె సముద్రం రెవెన్యూ పరిధిలోగల శాతవాహన కర్మాగారంలో విధులు నిర్వహి స్తున్న కార్మికులకు యాజమాన్యం 12 గంటల పని చేయించుకోవడం, కార్మికుల హక్కుల చట్టానికి వ్యతిరేకమని సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె చరవాణి ద్వారా విలేకర్లతో మాట్లా డుతూ.. భారత కార్మికుల హక్కు చట్టం ప్రకారం కార్మికులతో 8 గంటల పని చేయించుకోవడం చట్టబద్ధమని, 12 గంటల పని చేయించుకోవడం ఎక్కడా ఏ చట్టంలో లేదని శాతవాహన కర్మాగారంలో వలస కార్మికులతో 12 గంటల పని చేయించుకోవడం చట్ట ప్రకారం నేరమని కార్మికుల హక్కుల ను ఉల్లంగిస్తే కర్మాగారం వద్ద నిరసనలు వ్యక్తం చేస్తామని ఆమె కర్మాగారం యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఆమెతోపాటు మండల సిఐటియు నాయకులు చెన్నయ్య, బసవరాజు, శీనా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్ సర్క్యూట్‌తో జొన్న సొప్ప దగ్ధం

- 50వేలు ఆస్తినష్టం


మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

బొమ్మనహాళ్, జనవరి 29 ప్రభాతవార్త : మండల పరిధి లోని నేమకల్లు గ్రామంలో నివాన వముండే రైతు రామకృష్ణ నాలుగు ఎకరాల జొన్నసొప్ప ఆదివారం విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో కాలి బూడిదైం దని, సుమారు 50వేల విలువ ఉంటుందని రైతు తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచు పరమేశ్వర మాట్లాడుతూ.. కష్టపడి పండించిన రైతుకు సంబంధించిన జొన్న సొప్ప, విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో కాలడం చాలా బాదాకరమని, సుమారు 50 వేల వరకు రైతు నష్టపోయాడని, సమాచారం అందిని వెంటనే రాయదుర్గం ఫైర్ అధికారు లకు ఫోన్ ద్వారా తెలియజేశామని వారు అన్నారు. తన నీటి ట్యాంకు ద్వారా నీటిని అందించి గ్రామస్తుల సహకారంతో నిప్పును ఆర్పివేశామని ఫైర్ సిబ్బంది వచ్చే లోపు గ్రామస్తులు మంటలు ఆర్పారని తెలిపారు. అధికారులు పరిశీలించి నష్టపరిహారాన్ని అంచనా వేసి జిల్లా అధికారులకు సమాచారం అందించి నష్టపోయిన రైతును ఆదుకోవాలని సర్పంచు కోరారు.

## మండల రైతు సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు


నూతన మండల రైతు సంఘం కార్యవర్గం

కనగానపల్లి, జనవరి 29 ప్రభాతవార్త : మండల కేంద్రంలో ఆదివారం జిల్లా రైతు సంఘం గౌరవాధ్యక్షులు అధ్యక్షతన రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నగిరి కాటమయ్య ఆధ్వర్యంలో మండల రైతు సంఘం కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. మండల రైతు సంఘం అధ్యక్షులుగా నాగరాజు, గౌరవాధ్యక్షులుగా గోవిందు, ప్రధాన కార్యదర్శిగా ఈశ్వరయ్య, కోశాధికారిగా రఘు, ఉపాధ్యక్షులుగా రాజేష్, సహాయ కార్యదర్శిగా నాగరాజు, రాములను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి రమణ, సిపిఐ నాయకులు బాలరాజు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు


ఆంజనేయ స్వామి దేవాలయంలో కొబ్బరికాయలు కొట్టి మొక్కుకుంటున్న సామకోటి ఆదినారాయణ, తెదేపా నాయకులు

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేస్ బాబు చేపట్టిన యుగళం పాదయాత్ర విజయవంతం కావాలని కాంక్షిస్తూ పుట్టపర్తిలోని హనుమాన్ దేవాలయం నందు కొబ్బరికాయలు కొట్టి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ యంత్రాంగం మొత్తం యువగళం పాదయాత్ర విజయవంతం అయ్యేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వ పాలనలో ప్రజలు నలిగిపోతున్నారని, రాష్ట్రం మళ్ళి అభివృద్ధి చెందాలంటే టిడిపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఎప్పుడు ఇంత దరిద్రమైన పాలన చూడలేదని, తెదేపా నాయకులు, కార్యకర్తలను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి కేసులు పెట్టి ఇబ్బందుల పాలు చేశారని, అయినా ఎక్కడా తగ్గకుండా ఎదురొడ్డి నిలబడ్డ ఖ్యాతి తెదేపా నాయకులు, కార్యకర్తలకే దక్కుతుందన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు యాత్ర చేస్తున్నారని, అన్ని వర్గాల సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ప్రజల సమస్యల పరిష్కరించేందుకు ప్రయత్నిస్తారని, అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే తెదేపా అధికారం చేపట్టగానే సదరు సమస్యలు పరిష్కరిస్తారన్నారు. 400 రోజుల పాటు 4 వేల కిలోమీటర్ల మేర సాగే ఈ పాదయాత్ర ఎన్‌టిఆర్ ఆశయాలను, చంద్రబాబు విజన్‌ను ముందుకు తీసుకెళ్ళేందుకు వేదిక అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా రైతుల సంఘం కార్యదర్శి అమ్మినేని కేశవనాయుడు, నాలుగవ వార్డు ఇంచార్జ్ భీమినేని కిష్టప్ప, ఆరవ వార్డు ఇన్‌చార్జ్ బేకరీ నాయుడు, రాఘవేందర్ రెడ్డి, శంకరన్న, లెక్కల ముత్యాలు, ఎస్‌సి సెల్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సాయిప్రసాద్, గంగాధర్, వెంకట్రాముడు, రమేష్‌నాయుడు, కల్లూరి హరి, చెన్నకృష్ణ, యశ్వంత్, సుధాకర్, తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తేరు మరమ్మతులకు విరాళం


విరాళం అందచేస్తున్న నవీన్‌నిశ్చల్

హిందూపురం, జనవరి 29 ప్రభాతవార్త పట్టణంలోని శ్రీపేటా వేంకటరమణ స్వామి దేవస్థానానికి సంబంధించి తేరు మరమ్మతులకు ఏపి ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ ఆదివారం లక్ష రూపాయలను విరాళంగా ప్రకటించి 50 వేల రూపాయలను అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నవీన్‌నిశ్చల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## గౌస్‌సాహెబ్ మృతికి నాయకుల నివాళి


గౌస్‌సాహెబ్ మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న వేణుగోపాల్‌రెడ్డి

హిందూపురం టౌన్, జనవరి 29 ప్రభాతవార్త ఎంఎల్‌సి షేక్‌మహమ్మద్‌ఇక్బాల్ తండ్రి గౌస్‌సాహెబ్ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న హిందూపురంకు చెందిన పలువురు వైకాపా నాయకులు కర్నూల్‌లోని ఎంఎల్‌సి నివాసానికి చేరుకుని గౌస్‌సాహెబ్ భౌతికదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## ఉచిత మెడికల్ క్యాంప్


వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, జనవరి 29 ప్రభాతవార్త మండల కేంద్రంలో ఆదివారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. రామకృష్ణారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణ హృదయాలయ వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా డాక్టర్ నరసింహారెడ్డి గుండె జబ్బులు, బిపి, షుగర్, థైరాయిడ్, జనరల్ కేసులకు సంబంధించి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా ఈసిజి, షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి మందులు ఉచితంగా అందచేశారు.

## నలుగురు జూదరులు అరెస్ట్

పరిగి, జనవరి 29 ప్రభాతవార్త

మండలంలోని సిద్దిరాయినిపల్లి గ్రామ సమీపంలో జూదమాడుతున్నారన్న సమాచారం మేరకు పరిగి ఎస్ఐ నరేంద్ర సిబ్బందితో దాడులు నిర్వహించి నలుగురు జూదరులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 5,100 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## జాతీయ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జిఎం శేఖర్‌కు ఘనసన్మానం


శేఖర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గోరంట్ల, జనవరి 29 ప్రభాతవార్త

గోరంట్లకు చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు, పెనుకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్, జాతీయ రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీసత్యసాయి జిల్లా చైర్‌పర్సన్‌గా ఎన్నికైన జిఎం శేఖర్‌ను గోరంట్ల మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మరెన్నో రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో పదవులు చేపట్టాలని ఆ కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని కోరుకుంటూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, బొట్టు శీన, ఖజేంద్ర, నరేష్‌కుమార్, ముంతాజ్‌బేగం, షబ్బీర్‌అహ్మద్, రామాంజనమ్మ, లక్ష్మీదేవమ్మ, వెంకటాచలం, నాగరాజుయాదవ్, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హోటల్‌లో నగదు దొంగతనం

గుంతకల్లు, జనవరి 29 ప్రభాతవార్త : పట్టణంలోని రైల్వేస్టేషన్ ప్రధాన రోడ్డు మార్గంలో గల హోటల్ పవిత్రలో గుర్తు తెలియని దొంగలు చొరబడిన సంఘటనలో దాదాపు రూ.40వేలు నగదు దొంగతనం జరిగినట్లు భాధితులు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. సదరు సంఘటనపై పోలీసులు హోటల్‌లో ఏర్పాటు చేసిన సి.సి. కెమెరా నిఘా నేత్రాలను పరిశీలించారు. నిఘా నేత్రాల ద్వారా వారి పరిశీలనలో దొంగతనం పనితీరును గుర్తించడమే కాకుండా సదరు చోరుని ఆనవాలపై ఆరా తీస్తున్నారు. భాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రైలు కిందపడి కౌలు రైతు ఆత్మహత్య


రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడిన కౌలు రైతు కురుబ లింగన్న (ఫైల్‌ఫోటో).

గుంతకల్లు, జనవరి 29 ప్రభాతవార్త : గుంతకల్లు హనుమాన్ జంక్షన్ రైల్వేస్టేషన్ పరిధిలోని 275/19 కె.ఎం. సమీపంలో ఆదివారం తెల్లవారుజామున ఓ కౌలు రైతు రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వే జిఆర్‌పి పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు... పట్టణంలోని పాతగుంతకల్లు అంకాలమ్మగుడి ప్రాంతంలో నివాసముంటున్న కురువ లింగన్న (58) అనే కౌలు రైతు ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుని బంధువుల వాంగ్మూలం మేరకు గొజ్జెపల్లి గ్రామంలో సొంతంగా 2ఎకరాలు పొలం ఉందని, ఈక్రమంలోనే వేరేవారి నుండి 15ఎకరాలు భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం నిమిత్తం పలువురితో కొంతమేర అప్పులు చేసి మిరపపంటను సాగు చేశాడన్నారు. ఈక్రమంలోనే సొంతింటి నిర్మాణం చేపట్టడంతో మరికొంత అప్పు పెరిగిందన్నారు. ఒక వైపు వ్యవసాయంలో పంట సాగు అనుకున్నంత లేకపోవడం, మరోవైపు ఇంటి నిర్మాణం పనులలో అప్పులు దాదాపు రూ.15లక్షలుగా అంచనాలు రావడంతో అప్పు తీర్చడం కష్టసాధ్యమౌతుందని ఆవేదన చెందేవాడన్నారు. ఉదయం ఇంట్లో వేడినీటి ఏర్పాటు చేయాలని కుటుంబ సభ్యులకు చెప్పి బయటకు వెళ్లాడన్నారు. అంతలో రైలు కిందపడి మృతి చెందినట్లు సమాచారం అందినట్లు పేర్కొన్నారన్నారు. మృతుడికి భార్య నాగమ్మ, ముగ్గురు కుమారులు సంతానమన్నారు. సదరు సంఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, పంజాబ్ తరహాలో సీపీఎస్ రద్దు చేయాలి

-ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరరావు


నూతన కార్యవర్గ బాధ్యులతో యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరరావు తదితరులు

ఉరవకొండ, జనవరి 29 ప్రభాతవార్త : రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, పంజాబ్ రాష్ట్రాల తరహాలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. వజ్రకరూరులో ఆదివారం ఫెడరేషన్ మండల అధ్యక్షుడు అశోక్‌కుమార్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరుగగా ఆయనతోపాటు జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు, సహాధ్యక్షులు రామప్పచౌదరి, కోశాధికారి రాఘవేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న ఓపీఎస్‌ను ఒప్పుకునేదిలేదని స్పష్టం చేశారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్‌ప్రకాష్ ఉపాధ్యాయులను మాత్రమే దోషులుగా చేస్తూ నిందించడాన్ని యుటీఎఫ్ తరుపున ఖండిస్తున్నామన్నారు. గోవిందరాజులు మాట్లాడుతూ ప్రతినెలా ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని, 70శాతం పేవర్ ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు పర్మినెంట్ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. రామప్పచౌదరి మాట్లాడుతూ బదిలీల ప్రక్రియ రివైజ్డ్ షెడ్యూల్‌ను ప్రకటించి వెంటనే బదిలీలు ప్రారంభిచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, ఉరవకొండ అధ్యక్షులు రాజశేఖర్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శేఖర్, అశోక్‌కుమార్, గౌరవాధ్యక్షులు శ్రీనివాసగుప్త, సహాధ్యక్షులు జయరాములు, కోశాధికారి మైలారులింగ, మండల కార్యదర్శులు పావన మురళి, మోహన్ సుధీర్‌బాషా, రామచంద్ర, జిల్లా కౌన్సిలర్లు రాజకుమార్, నరసింహులు, చంద్రశేఖర్, వేణుగోవాల్, ఉపాధ్యాయులు రామచంద్రనాయక్, నరసింహులు, శ్రీనివాసరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**యుటీఎఫ్ వజ్రకరూరు మండల అధ్యక్షుడిగా పి.జయరాములు:** యుటీఎఫ్ వజ్రకరూరు మండల నూతన అధ్యక్షుడిగా పి.జయరాములు ఎన్నికయారు. ఎన్నికల అధికారి గోవిందరాజులు, పరిశీలకులు రామప్పచౌదరిల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా కె.శ్రీనివాసగుప్త, సహాధ్యక్షులుగా కె.శ్రీదేవి, జి.పావనమురళి, ప్రధాన కార్యదర్శిగా కె.శేఖర్, కోశాధికారిగా కె.మైలారులింగ, కార్యదర్శులుగా డి.రామచంద్రనాయక్, పి.గోపాల్‌నాయక్, జి.మల్లేశ్వరి, కె.రాంబాబు, ఎస్.ఈశ్వరి, హెచ్.సుధీర్‌బాషా, వి.మోహన్, బి.సుధాకర్, యం.పాలెం ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్లుగా కె.వి.రాజ్‌కుమార్, జి.చంద్రశేఖర్, పి.నరసింహులు, బి.జానకిరాములు, యం.వేణుగోపాల్, కె.చంద్రశేఖర్, కె.భాస్కర్, యు.అశోక్‌కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా టి.క్రిష్ణప్రసాద్, సభ్యులుగా కె.సుధారాణి ఎన్నికయ్యారు.

## ఆర్ఎంఎం అధ్యక్షుడిగా దావుద్ సలామ్

-నియోజకవర్గ అధ్యక్షుడిగా పామిడి తయూబ్ నియామకం


ఆర్ఎంఎం నూతన కార్యవర్గ బాధ్యులను సన్మానించిన దృశ్యం

ఉరవకొండ, జనవరి 29 ప్రభాతవార్త : రాయలసీమ ముస్లీం మైనార్టీ ఆర్గనైజేషన్ (ఆర్ఎంఎం) అధ్యక్షుడిగా విడపనకల్లు దావుద్ సలామ్ నియమితులయ్యారు. పట్టణంలోని ఆర్ఎంఎం కార్యాలయంలో ఆదివారం ఉదయం ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు అన్సర్ రహంతుల్లా ఆధ్వర్యంలో సమావేశం జరుగగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షుడిగా అన్సర్ ఖలందర్‌సాబ్, ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షుడిగా పామిడి తయూబ్, ఉపాధ్యక్షుడిగా యం.ఎ.కె.జిలాన్, టౌన్ ఇంచార్జ్‌గా కె.జిలాన్‌లను నియమించారు. వీరు రెండు సంవత్సరాలపాటు ఆయా బాధ్యతలు నిర్వహిస్తూ ముస్లీం మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు పామిడి సలీమ్, మహమ్మద్, జిలాన్, రఫీక్, హారూన్‌బాషా, బషీర్, రఫీ, గని, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున ఔదార్యం

-శివరామిరెడ్డి కాలనీలో సొంత నిధులతో 30 వీధిలైట్లు ఏర్పాటు


వీధి లైట్లు ఏర్పాటు చేయిస్తున్న వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున

ఉరవకొండ, జనవరి 29 ప్రభాతవార్త : ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ 15వ వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున తన ఔదార్యాన్ని మరొకమారు చాటుకున్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుకగల శివరామిరెడ్డి కాలనీ విస్తరించిన క్రమంలో కాలనీ చివర్లో నివశిస్తున్న ప్రజలు రాత్రిళ్లు వీధిలైట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఆయన తన సొంత నిధులతో ఆదివారం 30 వీధిలైట్లు ఏర్పాటు చేయించారు. సమస్యను విన్నవించిన వెంటనే స్పందించిన వశికేరి మల్లికార్జునకు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాణి విద్యానికేతన్ కరస్పాండెంట్ రఘురాములు, పంచాయతీ ఎలక్ట్రీషియన్లు ఓబులేసు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## రాకెట్లలో 3 కిలోమీటర్ల మేర ముళ్లచెట్ల తొలగింపు

-వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం

ఉరవకొండ, జనవరి 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో ఆదివారం వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సుంకలమ్మ ఆలయం నుండి బెంచి కాలువ వరకు 3 కిలోమీటర్ల మేర పెరిగిన ముళ్లచెట్లను జేసీబీతో తొలగించారు. రైతులు రాకపోకలకు ఇబ్బందులు పడుతుండటంతో స్పందించిన వైస్ ఎంపీపీ ఈ మేరకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డి.శివమ్మ, పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, వైసీపీ నాయకులు దయ్యాల నాగరాజు, రైతులు నెట్టం రవికుమార్, శ్రీనివాసులు, రామప్ప, రాజకుమార్, రారాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

-కళాశాల అభివృద్ధి రూ.25,000 విరాళం

ఉరవకొండ, జనవరి 29 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం కళాశాలలో 2010-13 మధ్య డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యాబోధన చేసిన గురువులను ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి తమవంతుగా 25,000 రూపాయలు విరాళం అందిస్తున్నామని ఇకపై కూడా తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం కో ఆర్డినేటర్ ఎస్.ఎ.అల్తాఫ్, అనంతపురం ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు డా॥మిద్ది మల్లికార్జున, అధ్యాపకులు బి.రామాంజినేయులు, యు.సీతారామగుప్త, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 120 కుటుంబాలు వైసిపిలోకి చేరిక



వైసిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దపప్పూరు, జనవరి 29 ప్రభాతవార్త

మండలంలోని తబ్బుల, సింగనగుట్టపల్లి గ్రామాలకు చెందిన చంద్రశేఖర్‌రెడ్డి (బాబు), ఓబిరెడ్డి, సుబ్బారెడ్డి, రామచంద్ర, నరసింహులు కుటుంబాలతో పాటు మరో 115 కుటుంబాల వారు టిడిపిని వీడి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై వైసిపిలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు ఉపాధి హామి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేమనాథరెడ్డి, జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, ఎంపిపి రామ్మూర్తిరెడ్డి, వైస్‌ఎంపిపి రామిరెడ్డి, జూటూరు రామ్మోహన్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి, చాగల్లు వాసుదేవరెడ్డి, రఘునాథరెడ్డి, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్‌జంప్‌లో జాతీయస్థాయికి తాడిపత్రి విద్యార్థిని



జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థిని

తాడిపత్రిఅర్బన్, జనవరి 29 ప్రభాతవార్త

పట్టణంలోని బుక్కపట్నంవీధిలోని నారాయణ ఈ టెక్నో పాఠశాల విద్యార్థిని సాయివర్షిత ట్రిపుల్‌జంప్‌లో మొదటి స్థానం సాధించి జాతీయస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థిని జాతీయస్థాయికి ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో ప్రత్యేకమైన శ్రద్ధ చూపి ఇలాంటి విజయాలు అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు శివ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇరువర్గాలు ఘర్షణ

యల్లనూరు, జనవరి 29 ప్రభాతవార్త





గాయపడిన గోపాల్‌రెడ్డి, రామనాథరెడ్డి

మండలంలోని అచ్చుతాపురం గ్రామంలోని ఒక వర్గానికి చెందిన రామనాథరెడ్డి మరొక వర్గానికి చెందిన గోపాల్‌రెడ్డి ఇరువురు అదివారం ఘర్షణ పడ్డారు. వివరాలు ఇలా వున్నాయి. అదే గ్రామానికి చెందిన గంగరాజు గృహ ప్రవేశానికి ఇరువురిని పిలవడంతో ఇరువురు అక్కడికి వెళ్లారు. పాతకక్షల నేపథ్యంలో ఇరువురు రాళ్లతో దాడులు చేసుకున్నారు. దాడిలో ఇరువురి తలలకు గాయాలయ్యాయి. దీంతో గాయపడిన ఇరువురిని తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీంతో ఇరువురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

## టెక్ జూనియర్ కళాశాలలో టాలెంట్ టెస్ట్

తాడిపత్రిరూరల్, జనవరి 29 ప్రభాతవార్త



ప్రతిభ చూపిన వారికి క్యాష్ అవార్డు అందచేస్తున్న దృశ్యం

పట్టణ సమీపంలోని టెక్ జూనియర్ కళాశాలలో ఆదివారం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో తాడిపత్రి నియోజకవర్గం పరిధిలోని దాదాపు 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 20 మందికి ఇంటర్ విద్య ఉచితంగా ఇవ్వడం జరుగుందని కళాశాల కరస్పాండెంట్ అశోక్‌కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ రామాంజినేయులు తెలిపారు. అదేవిధంగా ఉత్తమ శ్రేణిలో నిలిచిన మొదటి 5 మంది విద్యార్థులకు క్యాష్ అవార్డులను అందచేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ అశోక్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రామాంజినేయులు, సిబ్బంది అభినందించారు.

## కడవకల్లులో మెగా వైద్యశిబిరం



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పుట్లూరు, జనవరి 29 ప్రభాతవార్త

మండలంలోని కడవకల్లు గ్రామంలో అమరావతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వైద్యశిబిరానికి హాజరైన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 800 మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. చిన్న చిన్న వ్యాధులతో బాధపడుతున్న వారికి అక్కడే ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అమరావతి ఆసుపత్రి ఎండి ముత్యాలప్పను గ్రామస్తులు, సిపిఎం నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ముత్యాలప్ప మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చాలా మందికి వ్యాధులపై సరైన అవగాహన లేకపోవడంతో పాటు ఆరోగ్యశ్రీ పథకంలో ఏఏ రోగాలకు చికిత్సలు చేయించుకోవాలో తెలియక తీవ్ర ఇబ్బందులకు గురవుతూ లక్షల రూపాయలను వ్యయం చేసుకుంటున్నారని ఇలా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఆరోగ్యశ్రీ పథకంపై అవగాహన కల్పించడంతో పాటు అతి తక్కువ మొత్తంలోనే రోగాలకు చికిత్సలు చేయాలన్న ఉద్దేశ్యంతో ఈ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పుప్పాలలో గడ్డివామి దగ్ధం



యాడికి, జనవరి 29 ప్రభాతవార్త

మండలంలోని పుప్పాలలో శనివారం రాత్రి దొడ్డి రోగన్న అనే రైతుకు చెందిన గడ్డివామి అనుమానాస్పదరీతిలో దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు. దొడ్డి రోగన్న తనకున్న పశువుల కొరకు పశుగ్రాసం కింద వేరుశనగకట్టె, వరిగడ్డి కలిపి వామిగా వేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. అయితే గడ్డివామి కాలిన విధానం ఉద్దేశ్యంగా తగులబెట్టినట్లు వుందని కొందరు సందేహం వ్యక్తం చేశారు. కాగా పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టినట్లు, పశుగ్రాసం విలువ దాదాపు 70 వేల రూపాయల వరకు వుంటుందని గ్రామస్తులు తెలిపారు.

## ఉచిత కళ్యాణాలు జరిపించడమే నా లక్ష్యం

-బాగేపల్లి ఎమ్మెల్యే ఎస్ఎన్ సుబ్బారెడ్డి



మాట్లాడుతున్న బాగేపల్లి ఎమ్మెల్యే ఎస్ఎన్ సుబ్బారెడ్డి

అమడగూరు, జనవరి 29 ప్రభాతవార్త

ఉచిత కళ్యాణాలు జరిపించడమే తన లక్ష్యమని బాగేపల్లి ఎమ్మెల్యే ఎస్ఎన్ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. అమడగూరు మండల సరిహద్దులోని కర్నాటక మద్దేపల్లి గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల బహిరంగసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మాంపల్లి గ్రామ పంచాయతీకి చెందిన తాను గత కొన్ని సంవత్సరాల క్రితం బెంగుళూరులో స్థిరపడడం జరిగిందన్నారు. తాను జన్మించిన ఊరికి జిల్లాకి తనవంతు ఏదో ఒక సహాయం చేయాలనే ముఖ్యఉద్దేశ్యంతో గత 20 సంవత్సరాల నుండి ప్రతి ఏడాది బాగేపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో కర్నాటక ఆడపడచులకు ఇటు ఆంధ్ర అల్లుళ్లకి సంబంధించి కళ్యాణవేదికలో భాగంగా 516 వివాహాలు జరిపించి ప్రతి ఒక్క ఆడపడుచుకు ఒక సీమ ఆవు, 50 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. తాను పదవిలో వున్నా లేకపోయినా ఇలాంటి శుభకార్యాలను నిరంతరం జరిపిస్తానని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీకేంద్రమంత్రి వీరప్పమొయిలీ, స్పీకర్ శివశంకర్‌రెడ్డి, మంజునాథ్‌రెడ్డి, చిక్‌బల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే అంజనప్ప, గౌరిబిదనూరు జెడ్‌పి ప్రకాష్, బాగేపల్లి కౌన్సిలర్ నారాయణస్వామి, చేలూరు జెడ్‌పిటిసి అమర్‌నాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు గోర్తుపల్లి శంకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కాగానిపల్లి రఘునాథరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న పూర్వవిద్యార్థుల కలయిక



పూర్వవిద్యార్థులు కలుసుకున్న దృశ్యం

యాడికి, జనవరి 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం 2001-02 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు చేపట్టిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆకట్టుకుంది. ముందుగా సరస్వతిదేవి విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు సమర్పించి తమ గురులకు పాదాభివందనం చేశారు. అనంతరం కార క్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులుగా వున్నప్పుడు తాము చేసిన వివిధ కార్య క్రమాలు, ఆడిన ఆటలు, కలిసి తిరిగిన స్నేహాలు, గురువులతో చీవాట్లు, తదితర వాటి గురించి వివరించి అనంతరం తమ కుటుంబాల గురించి అందరికీ వివరించారు. ఈ కార్య క్రమంలో పూర్వ విద్యార్థులు, గురువులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కన్నడ నాటక ప్రదర్శన

బళ్లారి, జనవరి29, ప్రభాతవార్త



నాటక ప్రదర్శనలో తన ప్రదర్శనతో ఆకట్టుకున్న బాలుడు సుయోగ్ విగౌడ

నగరంలోని రాఘవ మెమోరియల్ అసోసియేషన్ అమృత మహోత్సవాల సందర్భంగా స్థానిక రాఘవ కళా మందిరంలో సాయ దవనసమాధి (చనిపోని వాడి సమాధి) అనే కన్నడ నాటక ప్రదర్శన జరిగింది. ఆద్యంతం ప్రేక్షకుల్ని ఈ నాటకం రంజింపజేసింది. జిల్లాకు చెందిన సీనియర్ రంగస్థల కళాకారుడు రమేష్‌గౌడపాటిల్ ప్రధానపాత్రదారిగా నటించారు. డాక్టర్ జోళదరాశి దొడ్డన్నగౌడ రచించిన ఈ నాటకంలో రమేష్‌గౌడ మనవడిగా బాలుడు సుయోగ్ విగౌడ తొలిసారిగా నాటక ప్రదర్శన ద్వారా అరంగేట్రం చేశాడు. తొలినాటకంలోనే అద్భుతంగా నటించి ప్రేక్షకులచేత అభినందనలు పొందాడు. డా.అన్నాజీకృష్ణారెడ్డి, హర్ష ఆచార్‌లు సంగీతం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన జిల్లా కన్నడ సాహిత్యపరిషత్ అధ్యక్షుడు డా.నిష్టిరుద్రప్ప గత 75 సంవత్సరాలుగా రంగస్థల కళామతల్లి సేవలో ఉన్న రాఘవా మెమోరియల్ అసోసియేషన్ కార్యం శ్లాఘనీయమని, పాఠశాల పిల్లలకు నాటకాల పట్ల అభిరుచి కలిగించి ప్రోత్సాహం అందించే నేపథ్యంలో అనేక కార్యక్రమాలను ఈ సంస్థ చేపడుతుండడం అభినందనీయమన్నారు. రాఘవ మెమోరియల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కె.చెన్నప్ప మాట్లాడుతూ సంస్థ 75వ అమృత మహోత్సవాల సందర్భంగా ప్రతినెలా ఒక తెలుగు, ఒక కన్నడ నాటకాలను ప్రదర్శించాలన్న తీర్మానం మేరకు ప్రతినెలా నాటక ప్రదర్శనలు చేస్తున్నామని, ఇందుకు ప్రేక్షకుల నుంచి ఉత్తమ స్పందన లభిస్తున్నట్లు, పిల్లల కోసం మరిన్ని కార్యక్రమాలను చేపడతామని చెప్పారు. ఉపాధ్యక్షుడు రమేష్‌గౌడ పాటిల్, విష్ణువర్ధన్‌రెడ్డి, ధనుంజయ, ఎం.రామాంజనేయులు, జి.ప్రభాకర్, టి.కొట్రప్ప, బెళగల్ వీరన్న, సీనియర్ జర్నలిస్టు ఎం.అహిరాజ్, కె.శ్యామ్‌సుందర్, ఎన్.వీరభద్రగౌడ, రమణప్పభజంత్రి, సేతిరఘురామ్, ప్రకాష్‌పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాభిమానులు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నూతన గృహ ప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నల్లచెరువు, జనవరి 29, ప్రభాతవార్త



ఆలయ చైర్మెన్ డిసి భాస్కర్‌రెడ్డికి పూలమాలతో ఘనసన్మానం

మండల కేంద్రంలోని ప్రముఖ మోడ్రన్ రైస్ మిల్ వ్యాపారవేత్త పడుచూరి నగేష్ నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమంకు ఆదివారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పరుచూరి నగేష్ శిల్ప దంపతులు ఎమ్మెల్యేకు దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా నిర్మించారు. ఈ గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, శ్రీపాలపాటిదిన్నె ఆలయ చైర్మెన్ డిసి భాస్కర్‌రెడ్డి, మాజ సర్పంచ్ నరసింహారెడ్డి, పోరెడ్డి వెంకటరెడ్డి, గోవిందురెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికలలో టిడిపి పార్టీని గెలిపించండి

- టిడిపి నాయకులు దండేగంగశేఖర్

నంబులపూలకుంట, జనవరి 29, ప్రభాతవార్త:



దండేగంగశేఖర్

ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ఆయన పాదయాత్రలో ఇచ్చిన హామీని మరిచి మూడు జనవరిలు వెళ్ళిపోయినా జాబ్ క్యాలెండర్ ఎందుకు విడుదల చేయలేదని మండల యువనాయకులు దండే గంగశేఖర్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గుర్తొచ్చిన నిరుద్యోగ యువత ఇప్పుడు గుర్తు లేరా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇంతవరకు ఒక్కకంపెనీని కూడా తీసుకొచ్చిన పాపాన పోలేదని వాపోయారు. రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువత అందరూ కూడా జగన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాలను గమనించి వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ రాష్ట్రంలో పరిశ్రమలు కావాలన్న నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలన్న, సైకో పాలన పోయి సైకిల్‌పాలన రావాలని, యువత గమనించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్ర నిరుద్యోగ యువత నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొని యువత సమస్యలను నారా లోకేష్‌దృష్టికి తీసుకెళ్ళి సమస్యలు పరిష్కరించుకునేలా ఆయనతో కలిసి యువగళం పాదయాత్రలో పాల్గొనాలని ఆయన కోరారు.

## వాహనాలు బహిరంగ వేలం



ఎస్సై రాంభూపాల్ యాదవ్

తనకల్లు, జనవరి 29, ప్రభాతవార్త:

మండలంలో నాటు సారా కేసులో పట్టుబడిన వెహికల్స్‌ను ఈ నెల 31 తేదిన ఉదయం 10 గంటలకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో బహిరంగ వేలం కలదు. కావున ఆసక్తిగలవారు డిపాజిట్, ఆధార్‌కార్డు, పొందుపరిచి వేలం పాటలో పాల్గొనాలని స్థానిక ఎస్సై రాంభూపాల్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## అలరించిన మహిళా కుస్తీ పోటీలు



మహిళల కుస్తీ పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి బి.ఎస్.ఆనంద్‌సింగ్

బళ్లారి, జనవరి29, ప్రభాతవార్త

కుందేలు కూడా వీరావేశంతో పోరాడిన విజయనగర సామ్రాజ్యం నేలలో హంపీ ఉత్సవాలు మూడు రోజులుగా ప్రజలకు, పర్యాటకులకు కనువిందు చేశాయి. ఉత్సవం నేపథ్యంలో కుస్తీ పోటీలు ఏర్పరచగా, గ్రామీణప్రజలు ఆసక్తిగా తిలకించేందుకు అధిక సంఖ్యలో కుస్తీ మైదానం వద్దకు చేరుకోవడం కనిపించింది. రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి, హొస్పేట ఎమ్మెల్యే ఆనంద్‌సింగ్ స్వతహా తప్పెట వాయించి కుస్తీ పోటీలను ప్రారంభించారు. సుమారు వంద మందికి పైగా కుస్తీ క్రీడాకారులు కుస్తీ పోటీల్లో పాల్గొనడం విశేషం. ఈసారి పురుషుల, మహిళల కుస్తీ పోటీలు ఏర్పరచగా, రెండు విభాగాల్లోనూ అవార్డులు ఏర్పరచడం జరిగింది. కుస్తీ పోటీలు కేవలం ఉత్సవాల్లో మాత్రమేగాకుండా జిల్లాస్థాయిలో ప్రతియేటా నిర్వహించాలని, ఈ మేరకు తాను జిల్లా యంత్రాంగానికి సూచన చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు స్పందించిన అధికారులు త్వరలోనే జిల్లాస్థాయి కుస్తీ పోటీలను హొస్పేటలో నిర్వహిస్తామని చెప్పగా, కుస్తీ పోటీలను ప్రోత్సహించే నేపథ్యంలో తగు బహుమతులు తన సొంత ఖర్చుతో ఇచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ఆనంద్‌సింగ్ చెప్పారు. ఈ సందర్భంలో డిప్యూటీ కమిషనర్ సిద్ధరామేశ్వర, తాలూకా పంచాయతీ ఈఓ రమేష్, క్రీడాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ హరిసింగ్‌రాథోడ్, మలపనగుడి గ్రామ పంచాయతీ అధ్యక్షుడు రఘునాయక్, ఉపాధ్యక్షుడు విరుపాక్షప్ప, జిల్లా పీఈటీ మాస్టర్ మునిరాజు పాల్గొన్నారు.

## కోనేరును భక్తులకు అందుబాటులోకి తీసుకురండి

- జనసేన పార్టీ కదిరి ఇన్‌చార్జ్ బైరవప్రసాద్



కోనేరును పరిశీలిస్తున్న కదిరి జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బైరవ

కదిరి, జనవరి 29 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ది గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి కోనేరును (బృగుతీర్థం) భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని కదిరి జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బైరవ ప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం కోనేరును, అక్కడ ఆలయంలోని బాత్‌రూమ్‌లను పరిశీలించి అక్కడ ఉన్న సమస్యలను స్థానిక విలేకరులకు తెలియజేశారు. ఖాద్రీశుని దర్శనార్థం తమిళనాడు, కర్ణాటక, తెలుగు రాష్ట్రాల నుంచి విశేషంగా భక్తులు తరలివస్తుంటారు. అతి పవిత్రంగా భావించే కోనేరులో పుణ్యస్నానాలు చేయాలంటే భక్తులు మురుగు నీటితో చేయాల్సి వస్తోందన్నారు. కోనేరు మొత్తం మురుగు నీరుతో నిండిపోయి పిచ్చి మొక్కలు మొలిసి పక్కనే ఉండే డ్రైనేజీ నీరు వచ్చి కోనేరులోనే కలుస్తోందన్నారు. అలాగే చేపలు కూడా కోనేరులో ఉన్నాయని, కోనేరుకు ఎలాంటి రక్షణ గోడలు లేక తీవ్ర అద్వాన స్థితిలో ఉందన్నారు. దీంతోపాటు ఆలయంలో కేవలం రెండు బాతురూములు మాత్రమే ఉన్నాయని మహిళా భక్తులకు స్నానమాచరించిన పిమ్మట దుస్తులు మార్చుకోవాలంటే బాతురూములు చాలడం లేదన్నారు. అలాగే లడ్డు పరిమాణం తగ్గిపోయిందన్నారు. వచ్చే మార్చిలో స్వామివారి బ్రహ్మోత్సవాలు మొదలవుతాయని, ఇంతవరకు కోనేరు అభివృద్ధి కానీ భక్తుల సౌకర్యాలు కానీ స్థానిక ప్రజా ప్రతినిధులు, పాలక మండలి వారు కానీ, ఆలయ అధికారులు కానీ పట్టించు కోవడం లేదని విమర్శించారు. పాలక మండలి సభ్యులు కేవలం ఫ్లెక్సీలలో ఆర్భాటాలకు ఫోజులు ఇవ్వడానికి మాత్రమే సరిపోతోందని, భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదని వారు విమర్శించారు. భక్తుల సౌకర్యాలు చూడకుండా ఇలాగే వ్యవహరిస్తే జనసేన ఆధ ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోలన కార్యక్రమాలుచేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చలపతి, మహేష్, లోకేష్, అంజిబాబు, ప్రతాప్, హరిబాబు, రాజశేఖర్, నాగముని, రెడ్డెమ్మ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పాలక మండలి ఎక్స్‌కోఆప్షన్ సభ్యుడికి ఘనసన్మానం



ఆలయ పాలకమండలి ఎక్స్‌కోఆప్షన్ సభ్యుడికి సన్మానిస్తున్న పట్ర కులస్తులు

నల్లచెరువు, జనవరి 29, ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధిగాంచిన శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానంలకు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి, ఆలయ చైర్మెన్ డిసి భాస్కర్‌రెడ్డి సహకారంతో కొమ్మినేని ఆంజినేయులు దాసుకు ఎక్స్‌కోఆప్షన్ మెంబర్‌గా పదవి కల్పించారు. ఈ సందర్భంగా పట్రకులస్థులైన సభ్యులు ఆంజినేయులుదాసుకు తన నివాసంలో పూలమాలలు వేసి దుశ్శాలువతో ఘనసన్మానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఆంజినేయులు దాసు మాట్లాడుతూ ఆలయ అర్చకులైన మేము స్వామివారి సేవలో పాలుపంచుకుంటూ నన్ను నమ్మి ఈ పదవిని కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పట్ర కులస్థులమైన మేము ప్రసిద్ది పొందుతున్నామని, శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామికి పాత్రులుగా భావించవచ్చునని, ఈ రోజు ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖలోని మా కులానికి గుర్తింపుపొందామన్నారు. మనం మనల్ని గౌరవించుకోవాలని, పదిమందిలో గుర్తింపు వస్తుందని ఉన్నతంగా ఎదగాలని, దేవస్థాన నిర్మాణంలో పట్ర కులస్థులు ఈ అవకాశాన్ని కల్పించారని, ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపోతు రవీంద్రనాయుడు, తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు గుజ్జు రామాంజినేయులు, స్టేట్ ఎంబిసి కార్పోరేషన్ డైరెక్టర్ గోసుల గంగులయ్య, పట్ర సంఘం నాయకులు, మండల అధ్యక్షులు తాతం జగన్‌మోహన్, గాండ్లపెంట శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు ఇతిహాసం పట్ల జాగృతి కోసమే హంపీ ఉత్సవం ఆచరణ

- మూడు రోజుల హంపీ ఉత్సవం ముగింపు కార్యక్రమంలో విజయనగర జిల్లా మంత్రి శశికళజొల్లే



హంపీ ఉత్సవాల ముగింపు కార్యక్రమ వేదికలో పాల్గొన్న మంత్రులు శశికళజొల్లే, బి.ఎస్.ఆనంద్‌సింగ్‌లు

బళ్లారి, జనవరి29, ప్రభాతవార్త

భావితరాలకు, యువతరానికి ఇతిహాసం, చారిత్రక నేపథం గల స్థలాల గురించి జాగృతి తెచ్చేందుకు ఇటువంటి ఉత్సవాలు ఎంతో ఆవశ్యకమని, మూడు రోజుల హంపీ ఉత్సవాలు విజయనగరరాజుల గత వైభవాన్ని అత్యంత ఘనంగా జనోత్సవంగా ఆచరించడం సంతోషదాయకమని విజయనగర జిల్లా ఇన్‌చార్జి మంత్రి శశికళజొల్లే తెలిపారు. మూడురోజుల హంపీ ఉత్సవం ఆదివారంనాడు ముగింపు కార్యక్రమం జరగగా, జిల్లా మంత్రి శశికళజొల్లే ఉత్సవం ప్రాధాన్యత గురించి మాట్లాడుతూ ఇటువంటి ఉత్సవాల ద్వారా మన సంస్కృతి, సంప్రదాయ, ఇతిహాసాన్ని తెలుసుకున్నట్లవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి బి.ఎస్.ఆనంద్‌సింగ్ మాట్లాడుతూ చారిత్రకమైన హంపీలో మూడు రోజుల హంపీ ఉత్సవాలు అత్యంత ఘనంగా, వైభవంగా ప్రజలను, యువతరాన్ని ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఉత్సవాలను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం చేసిన కృషిని మంత్రి శ్లాఘించారు.

విజయనగర జిల్లాకు ముమ్ముందు హెచ్చు భవిష్యత్ ఉన్నదని, విజయనగర రాజధాని హంపీలోని శిల్పకళా స్మారకాల రక్షణ బాధ్యత మనందరిది అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం హంపీ ఉత్సవం నవంబర్ 3, 4, 5 తేదీల్లో ఆచరించడం జరిగేది. అనంతరం జనవరిలో ఉత్సవాల నిర్వహణ చేయడం వల్ల పర్యాటకులకు, ప్రజలకు ఎంతగానో అనుకూలమయ్యిందని చెప్పారు. మైసూరు దసరా ఉత్సవం జరిగిన వెంటనే హంపీ ఉత్సవం ఆచరించడం సబబుగా ఉంటుందని, దీనిపై చర్చించి ఒక నిర్దిష్ట సమయాన్ని నిర్ణయించడం జరుగుతుందని చెప్పారు. హంపీ ఉత్సవం రూపకర్త, మాజీ ఉప ముఖ్యమంత్రి దివంగత ఎంపీప్రకాష్ అందించిన సేవల గురించి కొనియాడారు. వేదికలో వ్యవసాయశాఖ కమిషనర్ శివయోగి, జిల్లాధికారి టి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఉత్సవం సందర్భంగా నాలుగు వేదికల్లో వివిధ జానపద, నృత్య, సంగీత కార్యక్రమాలతో పాటు పలు నాటక, సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి.

# హంపీలో ఆకట్టుకున్న జానపద కళావాహిని



◄ హంపీ ఉత్సవాల్లో భాగంగా మూడో రోజున వేలాదిమంది కళాకారులచే జానపద కళావాహిని దృశ్యం - హంపీలోని రాతిరథం, ఉగ్రనరసింహ స్మారకాల శకటాలను తిలకిస్తున్న జనసమూహం ►



బళ్లారి, జనవరి29, ప్రభాతవార్త

మూడు రోజుల హంపీ ఉత్సవం చివరిరోజైన ఆదివారం సాయంత్రం హంపీలోని ఉద్గాన వీరభద్రేశ్వరస్వామి దేవస్థాం నుంచి విరుపాక్షేశ్వరస్వామి దేవాలయం వరకు భారీ జానపద కళాబృందాల ర్యాలీ ప్రదర్శన జరిగింది. తమ కళాప్రదర్శనలు చేసుకుంటూ దారి పొడుగునా ముందుకెళ్తున్న కళాకారుల ప్రదర్శనలు చూసి ఆనందంతో ప్రజలు, పిల్లలు కేరింతలు కొడుతూ కనిపించారు. అనేకమంది విదేశీ పర్యాటకులు సైతం జానపద కళాకారుల, వివిధరీతుల్లో చేస్తున్న నృత్య ప్రదర్శనల్లో పాల్గొని వారూ చిందులు వేయడం కనిపించింది. కళాకారులతో మొబైల్ ఫోన్లలో సెల్ఫీలు తీసుకుంటూ ఆసక్తిగా తిలకించారు. ప్రధానంగా జానపద కళావాహినిలో తాషరండోలు, డప్పు వాయిద్యం, వీరగాసెనృత్యం, నాదస్వరం, రామాయణ ఘట్టంలో శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు వేషధారణతో ఉన్న కళాకారుల నృత్యం కరడిమేళ, బుట్టబొమ్మల నృత్యం, మహిళల డోలు వాయిద్య నృత్యం, కంసాలే, నగారి, లంబాడీ మహిళల సామూహిక నృత్య ప్రదర్శన, పులివేషాలు, యక్షగానం, గొరవయ్యల నృత్యం తదితర అనేక కళాబృందాలు ప్రజలను రంజింపజేశాయి.

